క్లుప్తంగా

వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

మహేశ్వరం: ఘట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యే శంకర్‌ను పూల మాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆలయంలో అభిషేకం, హారతి, కుంకుమార్చన, తమలపాకులతో అర్చన పలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఘట్టుపల్లి గ్రామంలో స్వయంబు వీరాంజనేయ స్వామి ఆలయం కొలువుతీరడం ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు. తను ఎమ్మెల్యేగా గెలవక ముందు నామినేషన్ వేసేటప్పుడు వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, గెలిచిన అనంతరం మొక్కులు చెల్లించుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్గని సిద్ధేశ్వర్ గౌడ్, రామచంద్రగూడ మాజీ ఉప సర్పంచ్ అభిలాష్ గౌడ్, అంగోత్ భాస్కర్ నాయక్, అంగోత్ శ్రీను, కాట్రావత్ రమేష్ నాయక్, ఎకుల రాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం గూడూరు కమిటీ నియామకం



నూతన కమిటీతో సీపీఎం నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని గూడూరులో సీపీఎం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని శనివారం ప్రకటించారు. గ్రామ కార్యదర్శిగా జిముకల యాదయ్య, సహాయ కార్యదర్శిగా ప్రభువు, సభ్యులుగా వినోద, అనసూయ, యాదగిరి, ఎ.యాదయ్య, ఎం.అంజయ్య, బండి శ్రావణి, చిలుకల జంగయ్య, ఎస్.కొమురయ్యలను ఎన్నుకున్నామన్నారు. పార్టీ బలోపేతానికి తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, సిద్ధ అంజయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్లు శివకుమార్, పవన్ కుమార్ యాదవ్‌లు

పహాడీషరీఫ్: అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ ఆసరాగా ఉంటుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11, 12 డివిజన్ల కార్పొరేటర్లు చుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ పేర్కొన్నారు. మామిడిపల్లి గ్రామంలోని నలుగురు లబ్ధిదారులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్ల కాలంలో మామిడిపల్లి, రంగ నాయకుల కాలనీలో అనారోగ్యంతో చికిత్స పొందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చొరవతో మంజూరు చేయించామన్నారు. బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ బండారి గోపాల్ యాదవ్, ముదిగొండ శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

కందుకూరు: మండలంలో పులిమామిడి పరిధిలోని చీకటి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 14 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆలయ చైర్మన్ మొకరాల రాజశేఖర్‌శర్మ శనివారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టనున్న శ్రీనివాస కల్యాణ మండపం శంకుస్థాపనకు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన్ని చైర్మన్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గూడా రాజేశ్వరరావు, నర్వ రాఘవేంద్రరావు, వింజమూరి సుధాకర్ పాల్గొన్నారు.

వైభవంగా కుడారై ఉత్సవాలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జెన్నాయిగూడ శ్రీలక్ష్మినరిసింహ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం కుడారై ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి 108 గంగాళాల్లో నైవేద్యం నివేదన చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు, కానుకలు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అజయ్‌శర్మ, మురళీశర్మ, భక్తులు పాల్గొన్నారు.

కలగానే కళాశాల..

- ఏళ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోని పాలకుల హామీ
- ఉన్నత విద్యకు దూరమవుతున్న పేద విద్యార్థులు



మొయినాబాద్‌రూరల్: నగరానికి పైచదువులకు వెళ్తున్న విద్యార్థినులు(ఫైల్)

మొయినాబాద్‌రూరల్: మండలంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోవడం లేదు. నగర శివారు ప్రాంతం కావడంతో చేవెళ్ల నియోజకవర్గంలో అనేక పెద్ద పెద్ద ప్రైవేటు కళాశాలలు ఉన్నా.. అందులో విద్యనభ్యసించే స్థోమత లేకపోవడంతో 10వ తరగతి పూర్తిచేసిన ప్రతిభ గల పేద విద్యార్థులు మధ్యలోనే విద్యను ఆపేస్తున్నారు. మండలంలో ప్రతి సంవత్సరం దాదాపు 2 వేల మంది విద్యార్థులకుపైగా పదో తరగతి పాసవుతున్నారు. ఇంటర్ చదవాలంటే హైదరాబాద్, చేవెళ్లకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో మధ్యలోనే పేద విద్యార్థులు పైచదువులకు స్వస్తి చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. గత బీఆర్‌ఎస్‌ప్రభుత్వం ప్రతీ మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా అది నేటికీ కలగానే ఉంది.

పైచదువులకు స్వస్తి

మొయినాబాద్ మండలంలో 14 ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం దాదాపు 1500 మంది వరకు విద్యార్థులు పరీక్షలు రాసి పాసవుతున్నారు. ఇంటర్ చదవాలంటే ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించాల్సిందే. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక పేద విద్యార్థులకు ఇంటర్ విద్య భారంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా నేతల హామీలు నెరవేరకపోవడంతో విద్యార్థులకు దూర ప్రయాణం తిప్పలు తప్పడం లేదు. మండలంలో పెద్ద ప్రైవేటు కళాశాలలు, పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు ఉన్నా వీటితో మండల పేద ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని పది చదువుతున్న, చదివిన విద్యార్థులు వాపోతున్నారు. మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, ఒక ఎడెడ్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో చదువుతున్న పది పాసై విద్యార్థులు ఇంటర్ విద్య అటు నగరంతో పాటు చేవెళ్లకు వెళ్లాల్సిందే. కానీ అక్కడ ఆయా ప్రాంతాల వారికి ఎక్కువ అవకాశం ఇస్తుండడంతో ఇక్కడ నుంచి వెళ్తున్న విద్యార్థులకు సీట్లు దొరకడం కష్టంగా మారింది. చాలావరకు స్థానికుల తర్వాతే ఇతర వారికి చోటు కల్పిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు ప్రైవేటు కళాశాలలో చేరి ఫీజుల మోత భరించలేక పైచదువులకు స్వస్తి పలుకుతున్నారు.

మండలం.. ఉన్నత విద్యకు నిలయం

నగర శివారు ప్రాంతమైన మొయినాబాద్ మండలంలో 20 వరకు ఇంజనీరింగ్, 10 ఎంబీఏ, ఎంసీఏ, 2 వైద్య కళాశాలలు ఉన్నాయి. ఇన్ని కాలేజీలున్నా ఈ ప్రాంతంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు పదో తరగతితోనే చదువు మానేస్తున్నారు. జూనియర్ కాలేజీ ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ తీరుపట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే గండిపేట, షాబాద్, శంకర్‌పల్లితో పాటు మొయినాబాద్ మండల విద్యార్థులకు వెసులుబాటుగా ఉంటుంది. ప్రస్తుతం చేవెళ్లలో మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంది. పాలకులు దృష్టిసారించి మొయినాబాద్ మండలంలో కూడా కళాశాలను అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

నెరవేరని కళాశాల హామీ

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పాలనలో మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికలు పూర్తయిన మండలంలో ప్రభుత్వ కళాశాల నోచుకోలేదు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం కళాశాల ఊసే ఎత్తలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మొయినాబాద్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రస్తుతం పది చదువుతున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దూర ప్రయాణంతో ఇబ్బంది



ప్రతీ మండలానికి ఇంటర్ కళాశాల ఏర్పాటు చేస్తామని అధికారులు హామీలిచ్చినా మొయినాబాద్ మండలంలో నోచుకోలేదు. మండలంలో ఇంటర్ కళాశాల లేక విద్యార్థులు దూర ప్రాంతానికి వెళ్లలేకపోతున్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినులను దృష్టిలో పెట్టుకొని, ఈ ప్రభుత్వంలోనైనా కళాశాలను ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

–కె పూజిత, 10వ తరగతి, హిమాయత్‌నగర్ పాఠశాల

కళాశాల ఏర్పాటు చేయాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారింది. గతంలో ఇంటర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పినా నేటికీ నెరవేరలేదు. పేద విద్యార్థులు ఇంటర్ విద్యకు దూర ప్రయాణం చేయాల్సి వస్తోంది. అయినా అక్కడ ఉన్న కళాశాలల్లో సీట్లు దొరకకపోవడంతో ప్రైవేట్ కళాశాలల్లో చేరడంతో ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంటర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలి.

–మంజుల, మాజీ సర్పంచ్, హిమాయత్‌నగర్

హక్కుల సాధనకు కృషి

కేంద్ర కమిటీ సభ్యులు శెట్టి శివకుమార్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వీరశైవ లింగాయత్ కేంద్ర కమిటీ సభ్యులు శివకుమార్

మహేశ్వరం: వీరశైవ లింగాయత్, లింగ బలిజలు ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని రాష్ట్ర వీర శైవ లింగాయత్, బలిజ సంఘం కేంద్ర కమిటీ సభ్యులు శెట్టి శివకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీశివగంగా రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో వీర శైవ లింగాయత్, లింగ బలిజ సంఘం 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీర శైవ లింగాయత్, లింగ బలిజలు విద్యా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆయన సూచించారు. సమాజంలో అన్ని రంగాల్లో ఎదిగినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. అంతకు ముందు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, కార్యదర్శి సుంకరి సురేశ్, గౌరవ అధ్యక్షుడు మోదిని ఆనందప్ప, మన్సాన్‌పల్లి మాజీ సర్పంచ్ కంది అరుణ, మండల అధ్యక్షుడు సలేంద్ర శివకుమార్, ప్రధాన కార్యదర్శి శివానందం, మండల గౌరవ అధ్యక్షుడు మోదిని శంకరప్ప, సలహాదారు మోదిని శ్రీశైలం, సీనియర్ నాయకులు కంది రమేశ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇతర పార్టీల కార్యకర్తలు ఆకర్శితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సిరిగిరిపురం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా నిధుల విడుదల, రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో నిర్మాణం కానున్న ఫోర్త్ సిటీలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో చిట్టి మల్లేశ్, వెంకటేశ్, బాలరాజ్, శ్రీను, రాఘవేందర్, మహేందర్, గణేశ్, శ్యామ్ పలువురు చేరారు. పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, కాకి ఈశ్వర్, వత్తుల రఘుపతి, మురళీధర్ రెడ్డి, ఐ. నర్సింహా గౌడ్, కొ మరయ్య, జి.శ్రీను, నేనావత్ రాజు నాయక్,పాల్గొన్నారు.



కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

కాంగ్రెస్ నాయకుల జోక్యం తగదు

బీజేపీ కార్పొరేటర్ ఇంద్రసేనా

బడంగ్‌పేట్: నాదర్‌గుల్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని కొందరు స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకుల అనవసర జోక్యం తగదని 8వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ ఇంద్రసేనా హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మంజూరైన నిధులనుంచి 8వ డివిజన్‌లోని కోటగోడనుంచి రఘుహోమ్స్ కాలనీతో పాటు రోడ్డు విస్తరణకు, బీటీ రోడ్డు వేయుటకు రూ.30 లక్షలతో పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. ఒకవైపునుంచి పనులు కొనసాగుతుంటే కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. మిగిలిన పనులు సంక్రాంతి తర్వాత చేయిస్తానని కాంట్రాక్టర్ చెప్పినా వినకుండా వారు అడ్డగోలుగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనులు జరుగుతున్నా కూడా కోటగోడనుంచి రఘువంశీ కాలనీ వరకు బీటీ రోడ్డు వేయాలని కమిషనర్‌కు వినతిపత్రాలు ఇచ్చిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, అశోక్ తదితరులపై కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

శ్మశానవాటికల పరిశీలన



శ్మశానవాటికను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత, కమిషనర్ సరస్వతి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని పలు శ్మశానవాటికలను శనివారం కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. బడంగ్‌పేటలోని హిందూ శ్మశానవాటిక, బాలాపూర్‌లోని శ్మశానవాటికలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించి మాట్లాడారు. శ్మశానవాటికల్లో చెత్తా చెదారాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధనం, దర్పం, హోదా ఎంత సంపాదించిన చివరి మజిలీకి ఇక్కడికే వస్తారన్నారు. శ్మశానవాటికల్లో ప్రజలకు అన్ని వసతులు, ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ పారిజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బంగారి మనోహర్, నాయకులు రాళ్లగూడం శ్రీనివాస్‌రెడ్డి, గౌర శ్రీనివాస్, బంగారు ప్రభాకర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా పల్లకీ సేవ



పల్లకీ సేవలో భక్తులు

పహాడీషరీఫ్: వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా మామిడిపల్లిలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం తిరు వేదసేవ కనుల పండువగా నిర్వహించారు. స్వామి వారికి పల్లకీ నిర్వహించిన అనంతరం ఆలయ పరిసరాల్లో భక్తుల గీతాలాపనల నడుమ ఈ సేవ కొనసాగింది. ఆలయ ఈవో మురళీ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, పూజారి యు.సుధీర్ పంతులు పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, ఆలయ దాతలు ఎడ్ల కృష్ణారెడ్డి, దామోదర్ సచిన్ సోని, నిమ్మల నరేందర్ గౌడ్, వాసుదేవారెడ్డిలతో పాటు ఈరంకి విశ్వనాథ్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బండారి గోపాల్ యాదవ్, గణేష్ గౌడ్, నందీశ్వర్, సురేశ్ గౌడ్, స్వామి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



కేఎల్లార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నందిహిల్స్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

మీర్‌పేట: నందిహిల్స్‌లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కోరుతూ శనివారం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గంలోనే నందిహిల్స్ అతిపెద్ద కాలనీ చాలా వరకు అంతర్గత రోడ్లు అభివృద్ధికి నోచుకోలేదని కాలనీవాసులు కేఎల్లార్‌కు వివరించారు. కార్పొరేషన్ బడ్జెట్‌లో నందిహిల్స్ ప్రాంతానికి అత్యధికంగా నిధులు మంజూరు చేయించి రోడ్లను అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీనికి కేఎల్లార్ స్పందిస్తూ సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, మట్ట సత్యనారాయణ, సూదిని రాంరెడ్డి, శ్రీనివాసులు, బొడ్డు యాదగిరి, కోటేశ్వర్‌రెడ్డి, యాదయ్య, కాలనీ అధ్యక్షుడు చల్లా సురేందర్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, దామోదర్‌రెడ్డి, పర్వతాలు, మోనాచారి పాల్గొన్నారు.

కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని వినతి



మేయర్ పారిజాతకు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలోని 5వ డివిజన్ కాలనీలను అభివృద్ధి చేయాలని శనివారం వినాయకహిల్స్ ఫేస్–1 కాలనీవాసులు, ఇతర సంక్షేమ సంఘాల ప్రతినిధులు మేయర్ చిగురింత పారిజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 5వ డివిజన్‌లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. వినాయకహిల్స్ ఫేస్–1లో, న్యూమధురానగర్, ఇంద్రాహిల్స్ తదితర కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ ఇతర మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫేస్–1 కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, న్యూ మధురానగర్ కాలనీ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, ఇంద్రహిల్స్ కాలనీ అధ్యక్షుడు సోమయ్య, వెంకటేష్‌గౌడ్, నర్సింహాగౌడ్, రమేశ్, నాగమణి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓలు, ఎంఈఓ

మొయినాబాద్: మండల పరిధిలోని వెంకటాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ పాఠశాలలో 2000–2001 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుడు, ప్రస్తుత సంగారెడ్డి ఎంపీడీఓ సత్తయ్య, మొయినాబాద్ ఎంపీడీఓ సంధ్య, ఎంఈఓ వెంకటయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు చేశారు. పూర్వ విద్యార్థులను వారందరూ అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో, పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు తెలుగుదనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులతో తరలివచ్చి అందమైన రంగవల్లులతో ముగ్గులు వేసి అలరించారు. గాలిపటాలు ఎగురవేయడం, భోగి మంటలు, తీపి వంటలు, పాలపొంగులతో ఆనందంగా నిర్వహించారు. భోగి, మకర, కనుమ మూడు రోజుల విశిష్టతను నిర్వాహకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు బి.శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సంతోశ్, స్ఫూర్తి కాలేజీ సెక్రెటరి జగన్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆకుల గిరిధర్, గాయత్రి పావని తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

నేటినుంచి కబడ్డీ పోటీలు

మహేశ్వరం: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పెండ్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ చాలెంజ్ కప్–2025 కీశే మదిలపురం ప్రేమలమ్మ, కీశే జైత్వారం నారాయణరెడ్డిల జ్ఞాపకార్థం నిర్వహించనున్నారు. మదిలపురం జగత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జైత్వారం రాజశేఖర్‌రెడ్డి, నవభారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.30,000, ద్వితీయ రూ.15,000, తృతీయ రూ.10,000, చతుర్థి బహుమతి రూ.5,000లతో జ్ఞాపికలను అందజేస్తామని తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ. 200 చెల్లించి రిజిస్టర్ చేయించుకోవాలని నిర్వాహకులు, నవభారత్ యూత్ గౌరవ అధ్యక్షుడు జైత్వారం ప్రహ్లాద్‌రెడ్డి, అధ్యక్షుడు అయిల్ల కుమార్ గౌడ్‌లు కోరారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7013978588, 9848138674 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి

చేవెళ్ల: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో త్వరలో నిర్వహించబోయే స్వర్ణోత్సవాలకు పూర్వ విద్యార్థులందరూ వచ్చి విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ అడ్‌హాక్ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1955–2025 వరకు చదివిన కొంతమంది పూర్వ విద్యార్థులు కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 70 ఏళ్ల చరిత్ర కలిగి ఉందని, ఈ సందర్భంగా ఈ పాఠశాలలో త్వరలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించాలని పూర్వ విద్యార్థులంతా కలిసి నిర్ణయించామన్నారు. దీనికిగాను 1955 నుంచి ఇప్పటి వరకు ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులందరూ ఈ ఉత్సవాలకు ఆహ్వానితులేనని తెలిపారు. దీనికి పూర్వ విద్యార్థులు అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల ఫిబ్రవరి 16వ తేదీ ఆదివారం రోజు ఈ పాఠశాలలోనే మినీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని, దీనికి అందుబాటులో ఉన్నవారందరూ రావాలని కోరారు. ఈ మినీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో స్వర్ణోత్సవాలపై చర్చిస్తామన్నారు. మనం చదువుకున్న బడికి మన వంతుగా ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేయటంతో పాటు 70 ఏళ్ల చరిత్రకు గుర్తుగా పాఠశాలలో గుర్తిండిపోయేలా ఉత్సవాలు నిర్వహించాలని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీ నిర్ణయించిందని చెప్పారు. పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో అడ్‌హాక్ కమిటీ కోఆర్డినేటర్లుగా గోపాలచారి, చేగూరి బోజిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఆర్.శ్రీనివాస్, ఖాజాపాషా, ఎం.రమణారెడ్డి, పోచయ్య, కృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, సత్యనారాయణగౌడ్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, డీవీఆర్, జహంగీర్, చంద్రశేఖర్‌రెడ్డి, ఆగిరెడ్డి, గోపాల్, సంగమేశ్వర్, షఫీయొద్దీన్ తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్

షాద్‌నగర్: యువత ఉన్నత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. శనివారం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలు క్రీడాకారులకు పుట్టినిళ్లుగా మారాయన్నారు. గ్రామాల్లో ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో క్రీడలు నిర్వహించి ఐక్యతను చాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నర్సింగ్‌రావు, నాయకులు బాల్‌రాజు, సావిత్రి, నవీన్‌కుమార్, కృష్ణయ్య, భూపాల్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్‌గౌడ్, జమాల్‌ఖాన్, సాజిద్, జగన్‌మోహన్, గణేశ్‌గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.